
1954
సంఘం
AVM
ప్రొడక్షన్సు

# సంఘం

తారాగణం

| | | |
|---|---|---|
| N. T. రామారావు | .... | రాజా |
| V. నాగయ్య | .... | రామనాథం |
| S. V. రంగారావు | .... | అంజనేయదాసి |
| S. బాలచందర్ | .... | చంద్రం |
| S. V. సహస్రనామం | .... | సుందరం |
| R. బాలసుబ్రహ్మణ్యం | .... | కర్నల్ మల్లిఖార్జునరావు |
| T. V. రమణారెడ్డి | .... | ఏకా కన్నయ్య |
| మద్దాలి కృష్ణమూర్తి | .... | రామయ్యతాత |
| P. D. సంబంధం | .... | వెంకటప్పయ్య |
| వైజయంతీమాల | .... | రాణి |
| అంజలీదేవి | .... | కామిని |
| ఋష్యేంద్రమణి | .... | అబ్బాయమ్మ |
| హేమలతమ్మారావు | .... | రాణీతల్లి |

కుమారి పుష్ప, బేబీ రాధ

ఇంకా

రంగూన్ రామారావు, సుబ్రహ్మణ్యం,

ఆదిశేషయ్య — తదితరులు.

ప్లేబ్యాక్ పాటలు:

P. సుశీల, T. S. భగవతి, P. నాగేశ్వర్రావు.

మాధవపెద్ది సత్యం, రఘునాద్ పాణిగ్రాహి.

నిర్మాత:

AV. మెయ్యప్పన్

స్టూడియో:

**A. V. M. స్టూడియోస్**

ఈ [redacted]

Copyrights reserved

I. G. Rs. 0-2-0

## నిర్వాహకవర్గం

| | | |
|---|---|---|
| కథ : | ... | రా. వెంకటాచలం |
| పాటలు, మాటలు : | ... | "తోలేటి" |
| సహాయకుడు : | ... | G. V. నాగేశ్వరరావు |
| ఛాయాగ్రహణం : | ... | T. ముత్తుసామి |
| సహాయకుడు : | ... | V. R. రత్నం |
| శబ్దగ్రహణం : | ... | E. I. జీవా |
| సహాయకులు : | ... | K. జగన్నాథన్, M. K. బాలు |
| ఎడిటింగు : | ... | M. V. రామన్, K. శంకర్ |
| సహాయకులు : | ... | K. నారాయణన్, R. G. గోప్, శ్రీరామ్ |
| ప్రోసెసింగ్ : | .... | సర్దుల్ సింగ్ సేథి |
| అసోసియేట్ : | ... | B. V. నాయగమ్ |
| సహాయకులు : | ... | T. రామస్వామి, P. సోము, మనోహర్ సింగ్ |
| మేకప్ : | .... | K. N. కిని |
| సహాయకులు : | ... | K. సోము, T. రామచంద్రన్, K. గురుస్వామి |
| ఆర్టు : | ... | H. శాంతారాం |
| సహాయకుడు : | ... | M. అళగప్పన్ |
| సంగీతం : | ... | R. సుదర్శనం |
| ఆర్కెస్ట్రా : | ... | ఏ. వి. ఎమ్. స్టూడియో ఆర్కెస్ట్రా |
| నృత్యం : | ... | K. N. దండాయుధపాణి పిళ్లై |
| ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : | ... | R. రంగస్వామి |

దర్శకత్వం : **M. V. రామన్**

సహాయకుడు : **S. L. నారాయణ్**

# "సంఘం"



"భారతనారీ అభ్యుదయానికి నాయకురాలు నేనే" అంటూ ఆడపిల్లలు, ఆటబొమ్మలు కారని నిరూపించేందుకు, పూనుకొన్న - నారీరత్నం, మణిపురిలాస్యం - కథకళి తాండవం - భరత నాట్య విన్యాసం - ఏ దేశంలో వుంది. అంటూ సగర్వంగా సవాలుచేసే యువతీమణి....రాణి



వినయమే భూషణంగా, త్యాగమే ధర్మంగా అడుగడుగునా నిరూపిస్తూ తలిదండ్రులచేతలకి తాను గురియై సంఘానికి ఆదర్శప్రాయంగా నిలచే సకల సద్గుణరాసి, రాణికి ప్రాణస్నేహితురాలు....కామిని



"అతివ మన సమభాగినీ" అంటూ, స్త్రీ స్వాతంత్రానికి దోహదమిచ్చే, ఆధునిక సంస్కరణాసక్తుడు, అనంత విశ్వాన్ని అర్థంచేసుకొని ఆవేశపరుడు, నవయువకుడు....రాజా



వినోదమూ విజ్ఞానమూ మేళవించి జీవిత లక్ష్యాన్ని వాస్తవంగా సాధించే యదార్థవాది సుడితెలుసుకుని చురుకవేసే చురుకైనవాడు రాజాకి ప్రాణస్నేహితుడు....చంద్రం



బెంగుళూరులో కులంలేని పిల్లను పెళ్లాడి నంఘంలో వెలివేయబడ్డ నంస్కర్త - ఉన్న ఒక్కకూతురు కామినీకి కులంలేదనే మచ్చుతో వరుడుదొరకక్క నంఘదౌర్జన్యానికి తట్టుకోలేక అష్టఖష్టాలూపడి చివరికి తన జీవితాన్నే త్యాగంచేసిన త్యాగమూర్తి

...రామనాధం



పాతికేళ్ళ కాపురంతో "పెళ్లం - పెను భూతమురా, ఆడదానిని - నమ్మరాదురా" అనే వెర్రి వేదాంతంతో "పుట్టుకతోటే బుద్ధులు కులంతోటే గుణాలు – నూరుపురాలు వేసినా మారవనే, దృఢ నమ్మకం గల సనాతన పరుడు వీరాంజనేయ భక్తుడు - రాజాతండ్రి

...అంజనేయదాస్



వివేకం, విశ్వాసం, విడవకుండా కుటుంబంలోని కష్టసుఖాలన్నీ తనవిగా యెంచుకొనే నిష్కపటి. తల్లిలేని కామినిని పెంచి పెద్దదానిగాచేసిన నహృదయుడు రామనాధానికి నమ్మినబంటు

...రామయ్యతాత



మేమూ నంఘ నంస్కారులం మాకు గుణమేకాని కులంతో పనిలేదని పెద్దకబుర్లు చెపుతూ అషాడభూతి వేషాలతో అమాయకులకు ప్రతీకారం తలపెట్టే మునలినక్క

....ఏకా కన్నయ్య.

వీరందరూ కలిసిన కలగలుపే

నంఘం

# సంఘం

రచన: "తోలేటి"

1

రాణి:

భారత వీరకుమారిని నేనే
నారీ రతనము నేనే
భారత నారీ అభ్యుదయానికి
నాయకురాలిని నేనే ॥ భా ॥
స్వార్థముతో కులమత భేదముతో
నతతముపోరే భరతావని లో
శాంతిజ్యోతి వెలిగిస్తా...
కర్షకసౌఖ్యం కార్మికశ్రేయం
కలిగేమార్గం చూపిస్తా
కలిగేమార్గం చూపిస్తా ॥ భా ॥
రాణీరుద్రమ మల్లమదేవీ
రెడ్డి నాగమ్మ నేనే
రణ తిక్కనభార్యా
నతిమాంచాలా
శౌర్య ధైర్యములు నావే
శౌర్య ధైర్యములు నావే ॥ భా ॥

2

రాజా:

సాకీ: అడదంటే అలుసదేలా
అవనిలో దేవతే॥
పాట: అడదంటే అలుసుకాదోయ్
అవనిలో దేవతోయ్
అరసి చూడా లేదుభేదం
అతివ మన నమభాగినీ
నారీ మన నమభాగినీ ॥ అడ ॥
సాకీ: ముదముగొలిపే జీవితములో

పాట: ముదముగొలిపే జీవితములో
రథము నడిపే సారథోయ్
యిహపరాలకి దారిచూపే
గృహములో దీపమోయ్ ॥ అద ॥

3

నేపథ్యం:
జాతిభేదం నమసిపోదా
జనులు సుఖమందా
నీతిలేని పాడు సంఘం
నిజము కనుగొనదా ॥ జా ॥

సాటివారీ సమతచూచే
కాలమే రాదా........
నీవనీ, నేననీ, భేదమే విడనాడదా ॥ జా ॥

4

రాణి - కామినీ:

రాణి: సుందరాంగ మరువగలేనోయ్ రావేలా
నా అందచందములు దాచితినీకై రావేలా
ముద్దునవ్వుల మోహనకృష్ణా రావేలా
నీ నవ్వులలోరాలు సరాగాలు
రాగమయ రతనాలు ॥ సుంద ॥

కామిని: మేలికనులలోవాలు చూపులా ఆవేళా
ననుజూచి కనుసైగ చేసితివోయీ రావేలా
కాలిమువ్వలా కమ్మనిపాటా ఆవేళా

రాణి: ఆ మువ్వలలో పిలుపు, అదేవలపు
మురిపెముల కలగలుపు ॥ సుంద ॥

కామిని: హృదయ వీణతీగెలుమీటీ ఆవేళా

రాణి: అనురాగ రసములే చిందితివోయీ రావేలా

కామిని / రాణి: { మనసు నిలువదోయ్ మధువసంతమోయ్ రావేలా
పూవులు వికసించే, ప్రకాశించే
ప్రేమతో పలవించే ॥ సుంద ॥





బిచ్చగాడు:
సాకీ: ఈలోకమే భగవానుడు ఆడే
చదరంగమా? బొంగరమా?
నిదురించెడి భగవానుని ఉయ్యాలలజోలా
నిరుపేదల పేగుల రగిలే ఆకటిగోలా ॥ నిదు ॥
ధర చిన్నలు పెద్దలు దేవునిసంతతి కాదా
మరి యెవ్వరు సృజియించిరి శ్రమజీవుల బాధ
మరి యెవ్వరు రచియించిరి శ్రమజీవుల గాథ
ఒకని పానుపులో........
ఒకని పానుపులో పువ్వు లొకనికాలికి ముల్లూ
భగవానునికి రీతిగ వలపక్షమదేలా
ఈ లోకపు అన్యాయపు విషహాసములెల్లా
నిదురించెడి భగవానుని ఉయ్యాలల జోలా
మన లోకములో జాతిమత విభేదములేదా
భవనాల వెలుగు గుడిసెలలో చీకటిలేదా
నరజాతులలో...............
నరజాతుల అధికారపు సంఘర్షణలేదా
ఈ లోకమె రక్తపుటేరుల మున్గదుకాదా
పాడినపాటే పాడుట సంఘపుగోలా ॥ నిదు ॥

6

నృత్యగీతం:
కత్తి: కరవాలమా! నీ శూరతయిల చూపు బిరానా
అధికార మదోన్మాదులనే అణచుజగానా
వడి అణచుజగానా!
పరిపాలనమే నీవలెనే సాగునుకాదా
ధరసాగును కాదా!
కైజారు ఎవరినైనసరే రాజుసేయునే
మహరాజు సేయునే!
ఘనజీవితమే కావలెనా కత్తినిగొనుమా!
దశదిశలకు నేనొసగిన సందేశము నిడుమా
కలం: కలములోనీ శక్తిచూపీ జగమే ఏలెదమే – దేశం
కలకలలాడే కళలనుతేలే విద్యలుతెలిపెదమే

నాలుకపైన వాక్యమే నవకావ్యమై మెతయా
తతనాల నోటపలికే పలుకే గానమైవెలుగా
నవజీవితాన నమతాసాఖ్యం, నాట్యం చేయిస్తాం
సాఖ్యం నాట్యం చేయిస్తాం ॥ కల ॥

కత్తి: కత్తిలోబలమును తెలియకనే డంబాలు పలికేవే
పో పో పో

కలం: బుద్ధిలోబలమును తెలియకనే గొప్పలేల పలికేవే
పో పో పో

కత్తి: బాలచంద్ర, పాపారాయుల మేటికీర్తి నిలిపినదీకత్తి

కలం: తరతరాలు గడిచినా తెలుగువీర చరితము
స్వర్ణపుటల ప్రస్ఫుటించుశక్తి

సమాధానదేవత:

నేత్రాలు రెండూ ఎదురై పోర, అంతా అంధకారమే
ఎట్టిశక్తియూ తానై ఒంటిగా నిలచిగెలువ శక్యమా
మీలోన ఐకమత్యమే - యిాలోక సౌభాగ్యమే
కత్తి శక్తి, కలము యుక్తి, మేలుకోరి జగములోన
సహకరించి జయముపొందరే—

## 7

రాణి:

సాకీ: ఓంకార నాదస్వరూపా!
భావరాగ తాళప్రదీపా!
నాట్యకలాపా! నటరాజా!
నమో! నమో! నమామి!
ఇలలో సాటిలేని భారతదేశం మాదేశం ॥ ఇ ॥

కనులకు సుందరం - కళలకు మందిరం
మాదేశం సుందరం - కళలకు మందిరం ॥ ఇ ॥

పావనహిమశైలం - గౌరికిరీటం
నిర్మల గంగానది - జీవప్రవాహం
దక్కను వజ్రాల - పచ్చలహారం
మాకాశ్మీరం - రమ్యారామం ॥ ఇ ॥
భగవద్గీతా వేదనినాదం
గౌతమబుద్ధుని జ్ఞానప్రదీపం



రామకృష్ణబోధలో అమృతసారం
దేశాల వెదజల్లె దివ్యప్రదేశం ॥ ఇ ॥

కాళిదాస కావ్యం - జయదేవునిగానం
అజంత యెల్లోరా - అద్భుతశిల్పం
గాంధితమీంద్రుల - ఘనసందేశం
ఖండఖండముల - చాటేదేశం ॥ ఇ ॥

## 8

చంద్రం:

పెళ్ళి! పెళ్ళి! పెళ్ళి! పెళ్ళి! పెళ్ళి!
ఈడైనదానితో - జోడీగాహాయిగా
ఈలోకమందు సౌఖ్యాలుపొంది ఆనందమందగా ॥ పెళ్లి ॥

పందిళ్లకింద, విందులుచేసే
అత్తిల్లేస్వర్గం ఆనందమార్గం
భూలోకస్వర్గం ఆనందమార్గం....
అమ్మాయికి అబ్బాయి - అబ్బాయికి అమ్మాయి
చేరిన సంసారజీవితం సంఘంలో పూజితం
ఈలోకమందు సౌఖ్యాలుపొంది ఆనందమందగా ॥ పెళ్లి ॥

ప్రేమకి జాతి, గీతి, నీతి, రీతి లేదయ్యోయ్
తెలుపు నలుపు లేదయ్యోయ్
మూడు ముళ్లు వెయ్యాయ్యోయ్—
దేవుడు నన్నే చల్లగచూస్తే
అప్పుడె నాకూ అవుతుంది పెళ్లి
నాకూ అవుతుంది పెళ్ళి
సరోజ, గిరిజ, వనజ, జలజ
మాలతి, మాధవి, మల్లిక, మోహిని
ఎవతో ఓభామినీ, అచేనీ కామినీ
పట్నంపిల్లో, పల్లెటూరిపిల్లో
చిక్కినరాజా, చెక్కరికొట్టు
జణకుక్కతకధిమి, జణకుక్కతకధిమి
టికుటకు, టికుటకు, ఢుం, ఢుం
వైవాహకంకణం, ప్రాప్తిబంధనం
దైవ నిర్ణయం............ ॥ పెళ్లి ॥

9

కామిని :

నలుగురిలోనను - నగుబాటుచేయుట
న్యాయమ్ముగా - తోచెనా! కృష్ణా! ॥ నలు ॥
పలుమారు వారించ — పంతాలుమానవురా!
చాలు! చాలు! నీ నల్లాపములు కృష్ణా! ॥ నలు ॥
చక్కని పసిబాలుడనీ - చేత,
చెక్కిలి ముద్దిడుదువా! ఇది
ఏమని నే తెల్పుదూ - సాటీ
భామలు ఏమందురూ?
నరసాలు యిటమాని - జమునకు రాగదే
రాసలీల తెలగా-యిక చాలు చాలు విడువు క్రిష్ణా! ॥ నలు ॥

10

ఆంజనేయదాస్ :

ధిమికిట ధిమికిట వాద్యమృదంగా
బ్రహ్మానందకరీ! గజానన
తాండవ నృత్యకరీ!
బలభీమా! బలభీమా!
అపార తపగుణ మహిమా! జయ జయ
బలభీమా—
నమ్మరాదురా - ఆడదానిని నమ్మరాదురా!
నయవంచనచేసే ఆడదానిని నమ్మరాదురా!
నమ్మిచెడనివారూ, యిమ్మహిలో లేరు
మాయదారి ఆడదానిని నమ్మరాదురా!
వాలుచూపుల, మేలిపలుకుల
వలలో పడదోసీ
జిత్తులెన్నొచూపీ, మత్తుమందులేసే
మాయదారి ఆడదానిని నమ్మరాదురా!
పాడుమంధరా దశరథరాజూ
ప్రాణం తీసిందోయ్!
అతివకైక శ్రీరామచంద్రుని
అడవికి పంపిందోయ్!



కామి చిత్రాంగి సారంగధరుని
కాళ్ళుకోసినాదోయ్!
కలికి అహల్యా ఇంద్రునివొళ్ళూ
కళ్ళుచేసినాదోయ్!
చంద్రుడు చెడెరా ఆడదానిచే
దేవేంద్రుడు చెడెరా ఆడదానిచే
కౌరవపుత్రులు చెడిరీ ఆడదానిచే
విశ్వామిత్రుడు చెడెరా ఆడదానిచే
ఇంద్రుడు చెడెరా, చంద్రుడు చెడెరా
అందరు చెడిరీ ఆడదానిచే
ఆడదాన్ని నమ్మకునరుడా!
నమ్మకు నరుడా, నమ్మకు నరుడా
నరుడా నరుడా, నరుడా నరుడా!

11

రాణి :

పిల్ల : గుభీ గభీమని జాతులగోడలు
కూలిసి రావోయీ! — మామయ్యా
ఏలగ రావోయీ!
బలేపేమకీ, కులమూగిలమూ వాదములేదోయీ
మామయ్యా బేదము లేదోయీ!
మామయ్య : ఇక బలాదూరులోకం - ఓపిల్లా
నీదరిజేరా! నువ్వు
నాదరిజేరా!
నువ్వు నేనూ ఏకముకాగా
కులాలు మనకేలా! ఓపిల్లా
మతాలు మనకేలా!
రావే వయ్యారిబామా! ఇటు
రావే వయారిబామా!
చిట్టిపొట్టి, చిట్టిపొట్టి
చట్టపట్టా లేసుకుని
ఉందామె చిట్టిబామా
సొగసము కందామె చిట్టిబామా!

పల్లి: మేనేనరి సాటి ఎవరోయ్! మామయ్యా
సిలకని నేనోయ్! గోరెంకవి నీవోయ్!
యీడూ జోడూ కూడిన జంటా
కులాలకేమింటా! మామయ్యా
సుఖాలకేపంటా! రావోయ్
వయారి మామా! ఇటు రావోయ్
వయారి మామా!
చిట్టిపొట్టి, చిట్టిపొట్టి
చెట్టపట్టా లేసుకొని
ఉందామ చిట్టిమామా!
సొరగము కందామ చిట్టిమామా! ॥ గుభీ ॥

12

కామిని:

సాకీ: క్రూరదుర్విధి వ్రాతలా!
నా ప్రాణపతి, పదఘాతలా!
బాధతో, యీ వాదుతో
ఏలా వృధా బ్రతుకేలనే—


పల్లవి: ఆశలే అడియాసలా
సంద్రాన రేగే ఘోషలా
పేదరాలీ ప్రేమయే - యిల
ఘోరమైన నేరమా! ॥ ఆశ ॥


పాడులోకానా జాతులే
ఫీడలై పగబూనెనే
మానవత్వం లేక — యీ
దుర్మార్గ సంఘం మీరెనే ॥ పేద ॥

నాధునీ నిజసౌఖ్యమే — నా
ఆత్మబలిచే కలిగెనా?
హాయిగా నాజీవమే
విడనాడెదానే త్యాగిగా. ॥ ఆశ ॥


Columbia
యీ చిత్రంలోని పాటలు
కొలంబియా రికార్డులలో వినండి


ASIAN PRINTERS, MADRAS-5




AVM
ప్రొడక్షన్సు